ప్రజాశక్తి

శుక్రవారం 13 అక్టోబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉపాధి ప్రణాళికలు

✦ రియల్ టైమ్ ఎంప్లాయిమెంట్ దిశగా అడుగులు
✦ రూ.100 కోట్లతో స్కిల్ యూనివర్స్ ప్రారంభం
✦ 16న విశాఖకు సిఎం జగన్ రాక!



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో రియల్ టైం ఎంప్లాయిమెంట్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంట్లో భాగంగా ఈ నెల 16న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖకు రానున్నారని తెలుస్తోంది. అధికారికంగా సిఎం పర్యటన ఖరారు కానప్పటికీ జివిఎంసి పరిధిలో పర్యటన ఉండడంతో సంబంధిత అధికారులు నివేదికల తయారీలో తలమునకలయ్యారు. విశాఖలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఇప్పటికే పనిచేస్తున్న 'స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్'లో రూ.100కోట్లతో 'స్కిల్ యూనివర్స్‌ను లాంచింగ్ చేయనున్నారు. రాష్ట్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాలకు విశాఖ వేదిక కానుంది. అలాగే రుషికొండలోని ఇన్ఫోసిస్ కార్యకలాపాలను కూడా ప్రారంభించే దిశగా అదే రోజు సిఎం కార్యాచరణ తీసుకోనున్నారు. స్కిల్ యూనివర్స్ పూర్తిగా ఆధునీకరణ చేయబడింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో జాబ్ ఆఫర్ లెటర్స్ పొందిన స్కిల్డ్ యువతకు ఇక్కడ ట్రైనింగ్ ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నారు. దేశంలోని ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయులను ఇప్పటికే కుదుర్చుకుంది. రాష్ట్రంలో పరిశ్రమలు ప్రస్తుతం నైపుణ్యం గల వర్క్‌ఫోర్స్ కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో ఇదెంతగానో దోహదపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో 2019-2023 మధ్య కాలంలో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఓరియంటెడ్ స్కిల్స్‌లో సుమారు 14లక్షల మంది జాబ్స్ సాధించినట్లు ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ విభాగ అధికారులు చెబుతున్నారు. గడిచిన నాలుగేళ్లలో రూ.314కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలు, కార్యక్రమాల వల్ల అదనంగా 3.40లక్షల మందికి ఉపాధికి తోడ్పడ్డాయి. రాష్ట్రంలో 83 ప్రభుత్వ శిక్షణా పారిశ్రామిక శిక్షణా సంస్థలు, 87 పాలిటెక్నిక్ కాలేజీలు, 26 స్కిల్ కాలేజీలు ఈ కాలంలో రూ.106కోట్లతో ఆధునీకరించబడ్డాయి. ఇండస్ట్రీ-కమ్- ట్రైనింగ్ సెంటర్లుగా ఇవి స్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే 182 మేజర్ పరిశ్రమలతో గతంలో ఎంఒయులు కుదిరాయి. వాటిలో కియామోటార్స్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ, సామ్‌సంగ్ అల్ట్రా టెక్, సినైదర్ ఎలక్ట్రిక్, హుండాయ్ స్టీల్ అండ్ జాన్‌సన్ లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్స్ వంటివి ఉన్నాయి. ఈ నెల 16న విశాఖ పర్యటన ఖరారైతే విశాఖ కేంద్రంగా పలు కార్యక్రమాలకు సిఎం జగన్ శ్రీకారం చుడతారని తెలుస్తోంది.

లొడగలవానిపాలెం, వెన్నెలపాలెంలో...

సామూహిక గృహ ప్రవేశాలు

లొడగలవానిపాలెంలో గృహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి, జెసి విశ్వనాథన్

ప్రజాశక్తి-ఆనందపురం, పరవాడ

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఆనందపురం మండలం లొడగలవానిపాలెంలో 102, పరవాడ మండలం వెన్నెలపాలెంలో 173 ఇళ్లలో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు చేశారు.

ఆనందపురం : మండలంలోని లొడగలవానిపాలెంలో సంపూర్ణంగా పూర్తి చేసిన జగనన్న కాలనీని విశాఖ జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, హౌసింగ్ అధికారులతో కలిసి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గృహ ప్రవేశ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, లొడగనివానిపాలెంలో సుమారు 2.72 ఎకరాలలో జగనన్న కాలనీ లే-అవుట్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. విశాఖ జిల్లాలో 1.52 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, వీటిలో మొదటి విడతగా 29,500 ఇళ్లను పూర్తి చేసినట్లు చెప్పారు.

జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ, జగనన్న కాలనీల నిర్మాణంతో ఊర్లు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. ఈ కాలనీల్లో వంద శాతం రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయం ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పి.శ్రీనివాసరావు, కార్యనిర్వహక ఇంజినీర్ జి.సత్యనారాయణ, ఎంపిడిఒ లోవరాజు, తహశీల్దార్ రామారావు, జడ్‌పిటిసి సభ్యులు కోరాడ వెంకట్రావు, వైస్ ఎంపిపిలు శ్రీను, రామకృష్ణ, ధనలక్ష్మి, సర్పంచులు చందక లక్ష్మి, రాజేశ్వరి, వైసిపి నాయకులు మిగతా 2లో..

వెన్నెలపాలెంలో ప్రారంభిస్తున్న ఎంపీ సత్యవతి

16న ఇన్ఫోసిస్ ప్రారంభం

▶ వార్త 4లో..

కారుణ్య నియామక పత్రాలు అందజేత

▶ వార్త 8లో..

స్విమ్మింగ్ పూల్‌ను జివిఎంసి నడపాలి : సిపిఎం

▶ వార్త 8లో..

విశాఖలో సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ వర్క్ షాప్

▶ వార్త మెయిన్‌లో..

19న జివిఎంసి కౌన్సిల్ సమావేశం

57 అంశాలతో అజెండా సిద్ధం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి కౌన్సిల్ సమావేశం ఈ నెల 19న నిర్వహించనున్నట్టు కార్యదర్శి పి.నల్లనయ్య తెలిపారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం కోసం 57 అంశాలతో అజెండా సిద్ధం చేశారు. వీటిలో 14వ వార్డు పరిధిలోని ఎఎస్‌ఆర్ నగర్ (బి కాలనీ)ని మురికివాడగా నోటిఫై చేసే అంశం చేర్చడం చర్చనీయాంశం కానుంది. 68వ వార్డు పరిధి అక్కిరెడ్డిపాలెంలో రూ.69 లక్షలతో సామాజిక భవన నిర్మాణం, 69వ వార్డు పరిధి నాతయ్యపాలెం క్రిస్టియన్ శ్మశానవాటికలో రూ.96.05 లక్షలతో వసతుల కల్పన అజెండాలో చేర్చారు. నీటిసరఫరా విభాగం, యూజీడీ విభాగాల్లో పదేళ్ళ అనుభవం కలిగిన అన్‌స్కిల్డ్ సిబ్బందిలో స్కిల్డ్ అర్హతలు కలిగిన ఆప్కోస్ సిబ్బందికి వేతనాల పెంపు, మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 11వ వార్డులో రూ.8.12 కోట్లతో రోడ్ల విస్తరణ, కల్వర్టులు నిర్మాణం, ఫుట్‌పాత్ అభివృద్ధి, సామాజిక భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేశారు. గాజువాక జోన్ పరిధి 88వ వార్డు కొత్తూరు నుంచి వెదుళ్ళ నరవ వరకు రోడ్డు నిర్మాణం, చైల్డ్ ఫేత్ మిషన్ నుంచి నంగినారపాడు వరకూ రూ.1.99 కోట్లు, 86వ వార్డు కూర్మన్నపాలెం ఆర్చ్ నుంచి ఎంవివి పార్క్ అపార్ట్‌మెంట్ వరకూ రూ.1.95 కోట్లతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. భీమిలి డంపింగ్ యార్డులో బయోమైనింగ్ కోసం రూ.1.7 కోట్లతో పనులకు అజెండాలో చేర్చారు.

నాబ్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం

ప్రజాశక్తి -రాంబిల్లి : నేవల్ బేస్ నిర్వాసితుల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి డిమాండ్‌చేశారు. సిపిఎం రాంబిల్లి మండల సమావేశం గురువారం రుత్తల రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం, ప్రభావతి మాట్లాడుతూ, కొత్తపట్నం, వాడనర్సాపురం గ్రామాల మత్యకారులు చేపల వేటకు అవకాశం లేకుండా నేవీ లోపల పిషింగ్ బోట్లు బందించి అన్యాయం చేస్తున్నారని తెలిపారు. నాబ్ నిర్వాసితులు ఆందోళన సమయంలో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకపోవటం అన్యాయమన్నారు. దేశ రక్షణ కోసం భూములు, గ్రామాలు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వాలు ఇంత అన్యాయం చేయడం తగదని మండి పడ్డారు. చినకళవలాపల్లి గ్రామ ప్రజలు 30 ఏళ్లుగా ఫారెస్టు భూముల్లో యూకలిప్టస్, కొబ్బరి, జీడి మామిడి చెట్లు పెంచుకుని జీవించినా వారికి ఎటువంటి నష్టపరిహారమూ ఇవ్వకుండా ప్రహరీ నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామస్తులు వాడుకుంటున్న తాగునీటి బోర్లను కూడా లోపల వుంచి ప్రహరీ నిర్మిస్తున్నారని, వారికి తాగునీరు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ ప్రహరీ వల్ల రైతులు వ్యవసాయ భూములుకు రోడ్డు సౌకర్యం కూడా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించకుంటే ప్రజలను, నిర్వాసిత మత్స్యకారులును, రైతులును చైతన్య పర్చి మరోసారి ఆందోళన చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము, మండల కార్యదర్శి జి.దేముడునాయుడు, అచ్యుతాపురం పార్టీ నాయకులు కె.సోమునాయుడు, స్థానిక నాయకులు ఆర్.రాము, ఎన్.నారాయణరావు, సిహెచ్.నూకన్న, సిహెచ్.నూకరాజు, వై.రాము, సిహెచ్.రామకృష్ణ, ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం, ప్రభావతి తదితరులు

మొదటి పేజీ తరువాయి..

సామూహిక గృహ ప్రవేశాలు

బి.సత్యం, మద్ది వెంకటరావు, కార్య నిర్వాహక అధికారి వి.విజయలక్ష్మి, సహాయక ఇంజినీర్ సిహెచ్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో...

పరవాడ: పరవాడ మండలం వెన్నలపాలెంలో నిర్మించిన గృహాలను అనకాపల్లి ఎంపీ బివి.సత్యవతి, ఎమ్మెల్యే అదీప్ రాజ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ, పేదల సొంత ఇంటి కల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో సాకారమైందన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు మాట్లాడుతూ, అర్హత ఉన్న పేదలందరికీ ఇంటిని కల్పించడమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంమ్మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పరవాడ మండల ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి సభ్యులు పైల సన్యాసిరాజు, హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ మోహమ్మద్ దివాన్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్, హౌసింగ్ పీడీ రామరాణి, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎయు రిజిస్ట్రార్‌ను కలిసిన రంజిత్‌కుమార్

రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న రంజిత్‌కుమార్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమితులైన ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను రంజిత్ ప్రోపర్టీస్, డెవలపర్స్ సంస్థ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, అన్నెపు సురేష్ కుమార్ గురువారం అయన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

'జగన్ డొంక తిరుగుడు వేషాలు'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం రావడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డొంక తిరుగుడు వేషాలు వేస్తూ, మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ విమర్శించారు. నగరంలోని ఒక హోటల్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలనుద్ధరించేసినట్టు వైనాట్ 175 అని జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. రుషికొండ సర్వే నెంబర్ 19లో టూరిజం రీ డెవలప్‌మెంట్ పేరుతో కోర్టు ఉత్తర్వులకు వ్యతి రేకంగా సిఎం క్యాంప్ కార్యాలయం నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. రుషికొండపై తవ్వకాలకు 9.88 ఎకరాలకు మాత్రమే అనుమతులు పొంది, 22 ఎకరాల వరకూ తవ్వి, ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపించారు. సిఎం వస్తున్నారని రుషికొండపై నిర్మాణాలకు రూ.70 కోట్లు వెచ్చించడం దారుణమన్నారు. టూరిజం ముసుగులో అనధికారిక పరిపాలన భవనాలు నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పివిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

ఆసుపత్రుల శానిటేషన్ కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలి

రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ నగర పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్‌చేసింది. విశాఖ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన గురువారం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో కార్మిక, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాస్పిటల్స్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పి.వెంకటరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. కెజిహెచ్, విక్టోరియా ఘోషాసుపత్రి, ఇఎన్‌టి, మానసిక ఆసుపత్రి, టిబిహెచ్, రాణి చంద్రమతి దేవి ఆసుపత్రి, విమ్స్‌లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు వేలమంది పనిచేస్తున్నారని చెప్పారు. థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ కార్మికులుగా శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులు అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు. వీరికి నెలనెలా జీతాలు సక్రమంగా అందటం లేదన్నారు. ప్రస్తుతం రూ.16 వేలు ఇస్తున్నారని, ఇందులో కార్మికుల వాటా పిఎఫ్, ఇఎస్ఐ రూ.2010 పోను రూ.13990 మాత్రమే 2021 జూన్ నుంచి అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి నెలా జీతం 5వ తేదీన చెల్లించాలన్నారు. టిబి ఆసుపత్రి కార్మికుల బకాయిలు 3 నెలలు ఎ1 కాంట్రాక్టర్ చెల్లించాల్సి ఉందన్నారు. ఒక్కొక్క కార్మికునికి రూ.21 వేలు రావాల్సి ఉందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో మూడు షిఫ్టుల డ్యూటీ 24 గంటలు మాత్రమే ఉండాలన్నారు. అయితే 3 షిఫ్టులలో కలిపి 27 గంటల వరకు పని చేస్తున్నారని చెప్పారు. కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులపై పనిభారం తగ్గించాలని, సరిపడా కార్మికులను నియమించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ పేపర్స్ ఇవ్వాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణం పర్మినెంట్ చేయాలని, వారి జీతాలను రూ. 26 వేలకు పెంచాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి వివిధ హాస్పిటల్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌పై సదస్సు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌పై సపోర్టెడ్ ప్రోగ్రామ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం (ఐఐఎంవి) గురువారం ప్రారంభించింది. అధికారులు సంబంధిత వర్కింగ్ ఆర్గనైజేషన్‌లలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి శిక్షణ ఇవ్వనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వాల్తేరు డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యాసంబంధిత సేవలను అందించడంలో ఐఐఎంవి నిబద్ధతను ప్రశంసించారు. ప్రొఫెసర్ ఎంవి.అనురాధ మాట్లాడుతూ, అధికారులుగా వారి నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఈ ప్రోగ్రామ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భారతదేశంలోని అన్ని ప్రభుత్వ రంగాల నుండి 33 మంది అధికారులు పాల్గొన్నారు.

922వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 922వ రోజుకు చేరాయి. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు ఎం.కృష్ణారావు, కార్మికులు ఎల్.శ్రీనివాసరావు, డి.కిషోర్, ఉదయ్‌కుమార్, చంద్రశేఖర్, జె.ఈశ్వరరావు, బి.నవీన్ కుమార్, పి.పైడిరాజు, వి.చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు టి-షర్టులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : అనంతపురంలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో విశాఖపట్నం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లకు విశాఖపట్నం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ టి-షర్టులు పంపిణీ చేసింది. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జెకె.నాయక్, కార్యదర్శి డాక్టర్ డివిఎస్‌వి.శర్మ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ఎన్ మూర్తి, కె.మురళిపాత్రో, వి.ధనరాజు, శ్రీకాంత్, రవికుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టి షర్టులతో క్రీడాకారులు, అసోసియేషన్ సభ్యులు

'జగన్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎపిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, ఇంకా ఐదు నెలలే వారికి మిగిలాయని జనసేన అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒక హోటల్లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు సమీంపించే సరికి వైసిపి నేతలు కొత్త నాటకాలకు తెర తీశారని విమర్శించారు. ప్రజలు అడుగుతున్న ఏ కార్యక్రమమూ చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రామ్ మొదలు పెట్టారని, స్పోర్ట్స్ అంటూ, ఇండోర్ స్టేడియాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చేశారని ఎద్దేవాచేశారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE VISAKHAPATNAM
E.P.26/2020 in O.S.1536/2012

Between:
Boddu Nooka Venkata Nageswara Rao ...D.Hr/Plaintiff
And:
1) Sri Malladi Lova Raju
2) Sri Kothali Gopal ....J.Drs/Defendants

NOTICE

To,
J.Dr No.1: Malladi Lova Raju,
S/o late Satyanarayana, Hindu,
aged 47 years,
Employee No. 10059440,
Department M & EE,
Section Command Control,
O.H.C. S.T.A., Ground Floor,
Administrative Office, Block (A.O.B),
Visakhapatnam Port Trust,
Visakhapatnam.

Please take notice that the above mentioned decree holder herein has filed the above E.P. under Order XXI Rule 48. The Hon'ble Court was pleased to order notice to you and the above E.P. stands posted to **01-11-2023** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-11-2023 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
A.KAMESWARA RAO
A.V.V.S. RAMA RAO, Advocates
Old Venkojipalem, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT ANAKAPALLE
E.P.5/2019 IN O.S.177/2012

Between:
Mutchu Pentababu (Died) & others ...Dhrs
And:
Dekka Suribabu ... JDr

వేలం ప్రకటన

పై నెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఇందలి Judgment Debtors తాలుకా అమలు షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయించవలసిందిగా DHrs / వాదులు కోరుతూ పై అమలు గ్రంథమును దాఖలు చేయగా సదురు అమలు గ్రంథము వేలం నిమిత్తం తే 02-11-2023 దీని వాయిదా అయి ఉన్నందున వేలం పాట యందు పాడుకొన దలచిన వారు **తే:02-11-2023 దీని ఉదయం గం.10-30 ని॥ల కు** పై కోర్టు వారి యదుటకు హాజరై శ్రీ కోర్టు వారు జరుపు బహిరంగ వేలెంపాట యందు పాల్గొని వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చును. ఇంకన్ను యితర వివరములు కావలసిన యెడల పై కోర్టులో Deputy Nazar వారి కార్యాలయములో గాని లేదా యీ దిగువ తెలిపిన Decree Holders యొక్క అడ్వకేట్ గారి కార్యాలయములో గాని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్ ఆస్థి వివరం

Anakapalli District – Sabbavaram mandal – Anthakapalli village – RCC slabbed house covered by Asst.No.250 and Door No.2-50 measured by East to West 30 feet and north to south 25 feet and bounded by:
East:Vacant site of Naligiri Venkataramana
South: House of Bokam Srinivasarao
West : Panchayat C.C. Road
North: House of Gorsa Manikyam
Dhr Value : Rs.3,00,000/-
Amine Value: Rs.20,00,000/-
JDr value : Not given

LANKA JAGANNADHAM
LANKA PARVATEESWAR
Advocates
Anakapalli.
Anakapalli.
Dt. 27-9-2023

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. 69/2019 in O.S. 1068/2013

Between:
Smt. Sunkari Lakshmi . . . Decree Holder
And:
Marna Murali Krishna
. . . Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై తెలిపిన జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేది:06-11-2023న** వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది: 06-11-2023న ఉదయం గం. 10-30 ని॥ల నుండి సా॥ గం. 5.00** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

R.C.C.Slabbed house bearing D.No.5-2/3, in an extent of 110 Sq. Yards covered by S.No. 168/2, situated at Venkatapuram Village, Gopalapatnam, Sub-Registry, Visakhapatnam, within the limits of Greater Visakhapatnam Municipal Corporation, and Bounded by
East : Site of Gorle Appala Naidu
South : Site of Malla Nooka Raju
West : Remaining site of Defendent
North : 30 Feet Road
DHR Value : Rs. 5,00,000/-
Amin Value : Rs. 4,50,000/-
JDR Value : Not Furnished

M.A.PRASAD (BAJI NAIDU)
A.RAMAKRISHNA
Advocates, Gopalapatnam
Visakhapatnam. Cell : 9246673639

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 71 / 2021

బిట్వీన్:
ఎం.నానాజీ . . . వాది
మరియు:
భీముని వీరునాయుడు . . . ప్రతివాది
టు:
ప్రతివాది: భీముని వీరునాయుడు, తండ్రి (లేటు) నూకరాజు, మేలిపాక జగన్నాధపురం గ్రామం, అచ్యుతాపురం మండలం, విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తము **తేది: 30-10-2023కి** వాయిదా అయివున్నది. కావున సదరు దినమున అనగా **తేది:30-10-2023న ఉదయం గం. 10-30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కాని యెడల మీ పరోక్షమందు పై నెంబరు దావాను పరిహరించడమగునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
రాజాన గోవిందరావు
అడ్వకేటు, యలమంచిలి
సెల్: 9848460118
యలమంచిలి
తే:12-10-23

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 7/2019 in O.S. 89/2002

బిట్వీన్:
బొడ్డేడ నూకరత్నం . . . DHR
అండ్:
మారిశెట్టి సాంభమూర్తి . . . JDR

వేలం ప్రకటన

ఈదిగువ వివరించిన షెడ్యూలు ఆస్థిని శ్రీ కోర్టు వారు DHR వాదికి రావలసిన ఒ.ఎస్. 89/2002 దావా డిక్రీ బాకీ నిమిత్తం **తే: 1-11-23దిన** వేలం వేయుదురు. కావలసిన వారు ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** పాల్గొని పాడుకొనవలెను. ఈ ఆస్థిపై మునగపాక PACS బ్యాంకు వార్కి తేది:16-11-2017దిగా గల రి॥తనఖా దస్తావేజుకు లోబడి వేలం వేయుదురు.

షెడ్యూల్ ఆస్థి 7వ ప్రతి

Visakhapatnam District, Present Anakapalle District Anakapalle Sub-Registry, Munagapaka Mandal, Munagapaka Village, A wetland (Situated at Avakandam) an extant of AC 0.92 Cents Covered by S.No. 514/12 and Bounded by :
East : The Land of Malla Satyanarayana
South : The Land of Peela Paradesi Naidu
North : The Land of Pentakota Satyanarayana and others
West : The Land of Surisetty Gangayamma and Malla Subhadramma
DHR Values : Rs. 27,600.00
JDR Value : Nil
Market Value : Rs. 57,04,000

M.V.REDDY NAIDU
B.SOMA SUNDARA RAO
Advocate, Anakapalle

మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 37/2022 in O.S. 196/2016

బిట్వీన్: అక్కరమణి మంగమ్మ . . . DHR
అండ్: ఏదూరి నూక అప్పారావు . . .JDR

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలులో DHRకు రావల్సిన అమలు బాకీని చెల్లించక పోవుటచే JDRయొక్క ఈ దిగువ షెడ్యూల్ ఆస్థిని శ్రీ కోర్టు వారు **తే: 3-11-2023 దిని** వేలం వేయుదురు. కావున ఆ రోజు ఉదయం 10-30 ని॥లకు కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొని పాడుకొనవలెను.

షెడ్యూల్ ఆస్థి

Visakhapatnam District, Present Anakapalle District Anakapalle Sub-Registry, Anakapalle Village, R.S.Ward, Block No. 3, TS No. 175/2, Part Vacant Land along with Terraced house situated at Northen Side of Lakshmidevipeta bearing Assessment No. 1087014183 (Old Assessement No. 2445/3) and D.No. 5-2-42 (Old D.No. 5-2-21) and Bounded by
East : Muncipal Road
West : Joint Wall of this Property and Chandaka Kusulamma
South : Muncipal Road
North : Pathway of this Property Besides House of Y.Rama Rao
Total Extent at 72.222 Sq. Feet / 60.387 Meters
DHR Values : Rs. 10,00,000/-
Amin Values : Rs. 12,97,774/-
Market Value : Rs. 13,02,886/-
JDR Value : Not Mentioned

P.KATYAYINI
Advocate, Anakapalle

చదువుతో పేదరికం దూరం

ప్రజాశక్తి-పద్మనాభం : విద్యార్థులు బాగాచదువుకుని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని, చదువుతో పేదరికం దూరమౌతుందని జాతీయ ఆహార భద్రత కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి, పాఠశాలలు, అంగన్వాడీలు, రేషన్‌డిపోలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా రేవిడి రేషన్‌డిపో, రౌతులపాలెం ప్రాథమిక పాఠశాల, అనంతరం పద్మనాభం రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, అదే పాఠశాలలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పద్మనాభం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, మెనూ అమలుపై విద్యార్థులను ప్రశ్నించారు. నాడునేడు నిధులతో పాఠశాలల్లో మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు. రేషన్‌బియ్యంలో పౌష్టికాహార విలువలను పెంచేందుక ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలుపుతున్నారని, వీటిని ప్లాస్టిక్ బియ్యంగా భ్రమించి ఆందోళన చెందడం సరికాదన్నారు.వీటిని అలాగే వండి విద్యార్థులకు వడ్డించాలని, తద్వారా వారిలో జ్ఞాపకశక్తి, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. విద్యకు, ముఖ్యంగా విదేశీ విద్యకు జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ సిబ్బంది ఉమా సుందర్., ఎసిడిపిఒ ఎల్ సుజాత, శ్రీలత, పౌరసరఫరాల విభాగం డిఎం నరసింహారావు, సిఎస్‌డిటి శ్రీనివాసరావు, ఎస్‌ఐ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

బీమా పరిహారం పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకుని, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గండిగుండం గ్రామానికి చెందిన వాకాడ సతీష్ కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం చెక్కును గురువారం బ్యాంక్ అధికారులు అందజేశారు. ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ ఐ.ఫణికొండలరావు, చీఫ్ మేనేజర్ శ్రీనివాసమూర్తి బ్రాంచి మేనేజర్ ఎస్‌ఎస్.మూర్తి వచ్చి మృతుని తల్లి వాకాడ లక్ష్మికి చెక్కును అందజేసారు. స్థానిక సర్పంచ్ గన్‌రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు

అగ్ని ప్రమాద బాధితునికి అండ

ప్రజాశక్తి -తగరపువలస : షార్ట్ సర్క్యూట్‌తో సోఫా మరమ్మతుల దుకాణం దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితుడు రాజును స్వచ్ఛందసంస్థ సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి, ఫుట్‌బాల్ క్లబ్ కార్యదర్శి అక్కరమాని చినబాబు, సభ్యులు పి.విజయ్ గురు వారం పరామర్శించారు. బాధితునికి చినబాబు ఆర్థిక సాయంతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో రమాబాయి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కిరణ్ ఎంపికపై హర్షం

ప్రజాశక్తి - తగరపువలస : మహారాష్ట్రలో జరుగుతున్న 77వ జాతీయస్థాయి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకి స్థానిక ఫుట్‌బాల్ క్రీడాకారుడు టి కిరణ్‌కుమార్ ఎంపికయ్యాడని శ్రీపోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ కార్యదర్శి అక్కరమాని చినబాబు తెలిపారు. కిరణ్‌కుమార్ ఎంపికపై క్లబ్ కార్యదర్శి చినబాబు, సభ్యులు జె అప్పలకృష్ణ, పి శ్రీనివాసరావు, ఎం.రాంజీ తదితరులు హర్షం వెలిబుచ్చారు

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం : శొంఠ్యాం జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు పడాల ఛారిటబుల్ ట్రస్ట్, స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్, పద్మ పూజిత ఫౌండేషన్ అధినేత కృష్ణంరాజు పాల్గొన్నారు. చదువులో మంచి ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు ఫౌండేషన్ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

కార్యక్రమంలో జిల్లా స్పై, స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొద్దపు బంగార్రాజు, హెచ్‌ఎం జోగారావు పద్మ పూజిత ఫౌండేషన్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కె. శ్రీనివాస్, వెంకట్, ప్రాజెక్టు మేనేజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు

మండల సభలో సమస్యల ఏకరువు

ప్రజాశక్తి-భీమునిపట్నం : మండల సభలో పలువురు సభ్యులు సమస్యలపై ఏకరువు పెట్టారు. గురువారం ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణ రాజు (వాసు రాజు) అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పంచాయతీలకు సరిపడా నిధులు లేవని కొందరు సభ్యులు సమావేశంలో వాపోయారు.

తాళ్ళ వలస టిడిపి ఎంపిటిసి సభ్యులు కోరాడ రమణ మాట్లాడుతూ, తాళ్ళ వలస పంచాయితీలో ఏళ్ల తరబడి కమ్మల ఇళ్ళల్లో ఉన్న పేదలకు జగనన్న ఇళ్ల ఇవ్వలేదని, కొంతమంది అధికార పార్టీ నేతలు ఇళ్ల దక్కించుకున్నారని సమావేశంలో తీవ్రంగా విమర్శలు చేశారు. పూర్తి ఆధారాలతో దీన్ని నిరూపిస్తానని సవాల్ విసిరారు గెడ్డ వాగు ను సైతం ఆక్రమించి జగనన్న ఇళ్లను అనధికారికంగా నిర్మిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పందిస్తూ ఆధారాలు ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. అన్ని ఆధారాలతో ఇప్పటికే కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు కోరాడ రమణ తెలిపారు

తాటితూ రు ఎంపిటిసి సభ్యులు ఉండభట్ల ఆదిలక్ష్మి మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరిన కల్వర్టును పునర్నిర్మించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకుంటున్నా స్పందన లేదని ఆవేదన వెలిబుచ్చారు. దాకమర్రి ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు మాట్లాడుతూ, గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి భవనాన్ని నిర్మించాలని కోరారు. నారాయణరాజుపేట సర్పంచ్ కాద సూర్యనారాయణ మాట్లాడుతూ, పంచాయితీలో నిధులు లేనందున పాడైన విద్యుత్ స్తంభాలు వేయలేని పరిస్థితి ఉందని, ఆరు విద్యుత్ స్తంభాలు వేయాలని కోరారు. వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు మాట్లాడుతూ, గ్రామాల్లో సమగ్ర భూముల రీ సర్వే జరపాలని కోరారు. అన్నవరం పంచాయితీలో అనధికారికంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని వైస్ ఎంపిపి ఎస్ దుర్గాలమ్మ కోరారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ డి.పెద బాబు, ఎంపిడిఒ పి వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

వరుణ్ మోటార్స్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు

కంటి పరీక్షలు చేయించుకుంటున్న సిబ్బంది

ప్రజాశక్తి -గాజువాక : జిల్లా అంధత్వ నివారణా సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం గాజువాక వరుణ్ మోటార్స్ గ్రూప్ కార్మికులు, సిబ్బందికి ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్, జిల్లా అంధత్వ నివారణసంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ పి విశ్వమిత్ర, నేత్ర వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు. కంటి ఆరోగ్య సంరక్షణపై సూచనలు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విశాఖపట్నం ప్రతినిధులు అగర్వాల్, మహేష్, జూనియర్ వైద్యులు డాక్టర్ ఐ.కరిష్మా, డాక్టర్ స్నేహ, డాక్టర్ అమూల్య, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఆర్‌జసురేష్ ఆప్తోమెట్రిస్ట్ హరి కల్యాణి పాల్గొన్నారు..

గీతంలో అట్టహాసంగా 'గుసాక్ కార్నివాల్'

ప్రజాశక్తి- విశాఖపట్నం : గీతం సైన్ యాక్టివిటీ సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో విద్యార్థుల సాంకేతిక యువజనోత్సవం వందలాదిమంది విద్యార్థుల సమక్షంలో గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా ప్రారంభమైంది. రెండు రోజులపాటు నిర్వహించే ఈ యువజన సాంకేతిక ఉత్సవాన్ని గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు గురువారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు సాంకేతిక అంశాలపై వర్క్‌షాప్‌లను అలాగే విద్యార్థులు రూపొందించిన సాంకేతిక నమూనాలతో కూడిన ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి ఈ తరహా యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. గుసాక్ కార్నివాల్ పేరిట పదేళ్లుగా నిర్వహిస్తున్న ఈ సాంకేతిక యువజనోత్సవం ఎందరో భావిభారత పౌరులను, పారిశ్రామికవేత్తలను దేశానికి అందించిందన్నారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసి నూతన ఆవిష్కరణలకు ఊపిరి పోయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సమకాలీన అంశాలపై అవగాహన, సాంకేతిక మేనేజ్మెంట్ అంశాలలో, శాస్త్ర విజ్ఞాన ప్రగతిలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని తెలిపారు. యువజనోత్సవాలతో గీతం వర్సిటీ ఆవరణలో పండుగ వాతావరణం సంతరించు కుంది. సంప్రదాయ దుస్తులతో విద్యార్థుల ఫ్యాషన్ షో నిర్వహించారు. వివిధ సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై నిపుణుల పర్యవేక్షణలో వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థుల సందడి అంబరాన్ని తాకింది. శాస్త్రీయ పాశ్చాత్య సంగీతాలతో నృత్యాలతో విద్యార్థులు అలరించారు.

'గీతం' భాగస్వామ్యంతో 'ఫైజర్ అటానమస్ టీమ్స్'

ప్రజాశక్తి- విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 103 మంది విద్యార్థినులను ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా తన మూడవ 'ఫైజర్ అటానమస్‌టీమ్' (పిఎటి) బృందంలో చేర్చుకుంది. మైక్రోబయాలజీపై దృష్టి సారిస్తూనే, అదే సమయంలో పరిశ్రమలోని వివిధ విధుల్లో ప్రయోగాత్మక అనుభవాన్ని పొందేందుకు విద్యార్థినులకు అవకాశం కల్పిస్తూ, వారి అధ్యయనాలను తోడ్పాటు ఇస్తుంది. ఫార్మా హెల్త్‌కేర్ సెక్టార్‌లో కెరీర్ కోసం మహిళా విద్యార్థినులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

ఫైజర్‌లో ఉపాధ్యక్షుడు, ఫైజర్ గ్లోబల్ సప్లై సైట్‌లీడ్ మురళీధర్‌శర్మ మాట్లాడుతూ, ఫైజర్ అటానమస్ టీమ్స్' ప్రోగ్రాం అనేది భవిష్యత్తు నిపుణుల కోసం ఉత్తమమైన, అత్యంత ప్రాధాన్యమైన అభ్యాస అనుభవాలను రూపొందించే సాధికారత కార్యక్రమమని, ఇందులో పాల్గొనేవారు బ్యాచిలర్ డిగ్రీ చేస్తూనే, ఫార్మాలో అన్ని విభాగాలలో మూడేళ్ల అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు.

2022లో 47మంది విద్యార్థులతో ప్రారంభమైన పిఎటి, 2023లో 120 మంది,ప్రస్తుతం మరో 103 మంది విద్యార్థులను పిఎటిలో చేర్చుకుంది. ఫైజర్ గ్లోబల్ సప్లై ఇండియా డైరెక్టర్-పీపుల్ ఎక్స్‌పీరియన్స్ రవికిరణ్ తీగల మాట్లాడుతూ, గీతం విద్యార్థినులకు ఫైజర్ ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తూ, శ్రామికశక్తిలో వారిని ఏకీకృతం చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. గీతంలో డీన్ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ ,నూతన ప్రో విసి ప్రొఫెసర్ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలకు శారదా పీఠాధిపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పెందుర్తి :విజయవాడ కనకదుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని కోరుతూ దేవస్థానం ఛైర్మన్ రాంబాబు, పండితులు గురువారం విశాఖ శారదాపీఠాధిపతులను ఆహ్వానించారు. శారదాపీఠాన్ని సందర్శించిన వారు, ఉత్సవాల ఆహ్వాన పత్రికను పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాములకు అందజేసారు. ఉత్సవాలను ప్రారంభించి, అమ్మవారి తొలి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈనెల 15 నుంచి 24వరకు దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పర్యావరణహితంగా విశాఖ

ప్రజాశక్తి -కరాస: పర్యావరణహితంగా విశాఖను తీర్చిదిద్దాలని, ఎకో వైజాగ్ ను విజయవంతం చేయాలని నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కోరారు.గురువారం 52వ వార్డు మర్రిపాలెం ఉడా లేఅవుట్ కమ్యూనిటీహాల్‌లో 'ఐ సపోర్ట్ ఎకో వైజాగ్' కార్యక్రమంలో మాట్లాడుతూ, ఔషధ వనాలు, పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్ల వనాలు, మిద్దెతోటలు, ఇంటి చుట్టూ ఖాళీ ప్రాంతంలో కూరగాయలు, సుగంధ ద్రవ్యాల మొక్కల పెంపకం,కూరగాయల వ్యర్థాన్ని ఎరువుగా తయారు చేసి మొక్కలకు వేయడం వంటి అంశాల్లో అవగాహన పెంచుకుని ఆచరించాలన్నారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమెట్ ప్రతినిధి జెవి.రత్నం, జియ్యాని మారుతి పాల్గొన్నారు.

దివ్యకు ఎయు డాక్టరేట్

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ఫోర్‌మెన్ గొర్లె శ్రీనివాసరావు కుమార్తె గొర్లె దివ్యకు రసాయనశాస్త్ర విభాగంలో ఎయు డాక్టరేట్ లభించింది. ఎయు విసి ఆచార్య ప్రసాద్‌రెడ్డి ఈ మేరకు పట్టాను అందజేశారు. 'డిజైన్ ఆఫ్ మైక్రోవేవ్ అండ్ డిపెప్టైడ్ అసిస్టెడ్ సోల్-జెల్ సింథసిస్ ఆఫ్ బయోఫండింగ్‌మేన్షన్:2, ఫండెడ్‌మాంటీషన్2' అనే అంశంపై పరిశోధన జరిపి, సమర్పించిన థీసెస్‌కు దివ్యకు డాక్టరేట్ దక్కింది. ఎయు కెమెస్ట్రీ ప్రొఫెసర్ ఆచార్య టి.శివరావ్ గైడ్‌గా పర్యవేక్షించారు. తనకు డాక్టరేట్ రావడంపై దివ్య స్పందిస్తూ, అన్ని విధాల సహకరించిన కుటుంబ సభ్యులకు, సహచరులు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 44వార్డు మాదేటిగార్డెన్స్ లో రూ.40లక్షల వ్యయంతో సిసి డ్రైన్లు, డ్రైనేజీ, గెడ్డ అడుగున సిమెంట్ కాంక్రీట్ పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. అక్కయ్యపాలెం,వేణుగోపాల స్వామి ఆలయం వెనుక మాదేటి గార్డెన్స్‌లో మండల పార్టీ అధ్యక్షులు, జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హబీబ్, ఖాన్, హరనాథ్, వెంకటరావు, సీతారాం, గోపి, గ్రామ పెద్దలు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, టి నగర పాలెం పంచాయతీకి చెందిన పి రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. మృతుని భార్య నారాయణమ్మకు వైఎస్ఆర్ బీమా తక్షణ సాయంగా రూ.పదివేలను సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, ఎంపిటిసి సభ్యులు పల్లా నీలిమ అందజేశారు.

నేడు విద్యుత్తుకు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం: విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఈనెల 13న శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎపిఇపిడిసిఎల్ ఎఇ సురేష్ కుమార్ తెలిపారు. పెద్దిపాలెం, పల్లిపేట, మచ్చవానిపాలెం, బిపి.కల్లాలు, పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి, వెంకటాపురం, జగన్నాధాపురం, బోనిరోడ్ తదితర ప్రాంతాలకు విద్యుత్ ఉండదన్నారు.

డైట్‌లో జానపద నృత్య పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో శుక్రవారం జానపద నృత్యపోటీలు ఘనంగా నిర్వహించారు. జనాభా విద్య కార్యక్రమంలో భాగంగా జరిగిన పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని 25 పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ ప్రారంభించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు వైస్ ప్రిన్సిపల్ జి రవి, న్యాయనిర్ణేతలు మూర్తి, త్రినాథరావు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై నిరసన

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి -మాధవధార : పారిశుధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కంచరపాలెం జోన్ సిఐటియు నాయకులు ఎస్. శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం 50వ వార్డు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జివిఎంసి పరిధిలోని పారిశుధ్య కార్మికులకు ఏడు నెలల హెల్త్ అలవెన్స్ బకాయి చెల్లింపులో తీవ్ర జాప్యం తగదన్నారు. అలాగే ప్రతినెలా కొంతమంది కార్మికుల వేతనాలు మిస్సింగ్ అవుతున్నాయని, దీంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతినెలా ఇలాగే జరుగుతున్న సమస్యను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపకపోవడం దారుణమన్నారు. గతనెలలో సమ్మె సమయంలో పారిశుధ్య కార్మికుల సమస్యలన్నీ 15రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యంత్రాంగం ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు తక్షణమే స్పందించి, ఇచ్చిన హామీమేరకు సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసనలో లక్ష్మణ్, ఈశ్వరరావు, శంకర్, ఎర్నిబాబు, రాము పాల్గొన్నారు.

16న ఇన్ఫోసిస్ ప్రారంభం

మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి -మధురవాడ : రుషికొండ ఐటి సెజ్, హిల్ నెంబర్-2 ఇన్ఫోసిస్ నూతన భవనాన్ని ఈనెల 16న సిఎం జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తారని రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉన్నతాధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విశాఖలో రుషికొండను ఐటి హబ్‌గా చూడాలన్న కలను జగన్ సాకారం చేస్తున్నారన్నారు. ఇన్ఫోసిస్ తర్వాత మరిన్ని ఐటి కంపెనీలు విశాఖ రానున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, అమూల్ కులకర్ణి, వెంకటేష్ పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగికి ఘనసత్కారం

శంకర్ జగన్నాథ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ సంతోషి తదితరులు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తు విజయనగరం జిల్లా, డెంకాడ ఇఒపిఆర్‌డిగా ఉద్యోగోన్నతితో బదిలీపై వెళ్లిన శంకర్‌జగన్నాథ్‌ను శుక్రవారం తాటితూరులో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సిరిగిడి సంతోషి అధ్యక్షతన జరిగిన సత్కారసభలో విఆర్ఓ శ్యామ్ సుందర్, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఉండభట్ల ఆదిలక్ష్మి, వార్డు సభ్యులు ఎం గురునాయుడు, కనకారావు, పంచాయితీ పాలక వర్గ సభ్యులు, సచివాలయ ఉద్యోగులుపాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- ఆనందపురం:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో తర్లువాడ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రపోటీలకు ఎంపికయ్యారు. ఫుట్‌బాల్ పోటీలకు ఎం.ఆదర్ష్, జి బన్నీ, కె.యోవన, స్విమ్మింగ్‌లో ఎం తరుణ్, బి రాజు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, హెచ్ఎం జ్యోతి, పీడీ పొన్నాడ మాధవరావు అభినందించారు

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

వార్డులో పర్యటిస్తున్న జెడ్‌సి మల్లయ్యనాయుడు

ప్రజాశక్తి- వేపగుంట : పర్యావరణం, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల చిన్నపాటి నిర్లక్ష్యం చేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని జివిఎంసి ఎనిమిదో జోన్ కమిషనర్ మల్లయ్యనాయుడు అన్నారు. గురువారం 489 సచివాలయ పరిధిలో పర్యటించి, స్వచ్ఛసర్వేక్షణ్‌పై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, ఇంటి ఆవరణలో మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. దోమలు, లార్వాలు వృద్ధి చెందడానికి ఆస్కారముండే నీటి నిల్వలు ఇంట్లో, పరిసరాల్లో లేకుండాచూసుకోవాలన్నారు. సచివాలయ పరిధిలో వీధులు, డ్రైనేజీల పరిశుభ్రతను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ రమణ, సచివాలయ అడ్మిన్ బాలభరత్, శ్రీదేవి, ఎఎన్ఎంలు మహలక్ష్మి, హేమంత లావణ్య పాల్గొన్నారు.

వెల్లంకి సచివాలయాన్ని ఐఎస్ఒ ప్రతినిధి సందర్శన

వెల్లంకి సచివాలయ సందర్శనలో ఈశ్వరన్

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని వెల్లంకి సచివాలయాన్ని ఐఎస్ఒ ప్రతినిధి ఈశ్వరన్ సంబూర్తి గురువారం సందర్శించారు. సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఎంపిటిసి అప్పలనాయుడు ఉప సర్పంచ్ కాంచరాపు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది ఆయనను ఘనంగా స్వాగతించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఇతరత్రా పలు అంశాల ఆధారంగా ఐఎస్ఒ సర్టిఫికెట్ జారీకి ఈ పరిశీలన జరిపారు. పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా వెల్లంకిలో అమలౌతున్న పథకాలపైఅధ్యయనం చేశారు. వాటిపై సంతృప్తివ్యక్తం చేసి ఐఎస్ఒ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేస్తామన్నారు.

ఐఎసిసి వైస్‌చైర్మన్‌గా 'గీతం' డైరెక్టర్ శ్రీదేవి

దేవిరెడ్డి శ్రీదేవి

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎసిసి) ఆంధ్ర తెలంగాణ ఛాప్టర్ ఉపాధ్యక్షురాలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ దేవిరెడ్డి శ్రీదేవి ఎంపిక అయ్యారు. 55ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఐఎసిసి ఉపాధ్యక్ష పదవికి ఒక మహిళ ఎంపిక కావడం ఇదే మొదటిసారి. ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ఇన్నోవేషన్ ఫెలోగా గతంలో ఎంపికైన దేవిరెడ్డి శ్రీదేవి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా యువతను తీర్చిదిద్దడంలో, స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో ప్రశంసనీయ పాత్ర పోషించారు. నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అవార్డుతో పాటు వివిధ సంస్థల నుంచి అవార్డులు అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మహిళా పారిశ్రామిక వేత్తలకు వెనుదన్నుగా నిలవడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. శ్రీదేవి ఎంపిక పట్ల గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అభినందనలు తెలిపారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో 18 పతకాలు

తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన చిన్నారులు

ప్రజాశక్తి -మధురవాడ : ఉత్తరప్రదేశ్ నోయిడా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 5నుంచి 8వరకు జరిగిన జాతీయ స్థాయి ఓపెన్క్యోరుగి, పూమ్‌సే తైక్వాండో పోటీలలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు 18 పతకాలు సాధించినట్లు తైక్వాండో ప్రతినిధులు తెలిపారు విజయనగరం జిల్లాకు 3 బంగారు, ఒక రజతం, నాలుగు కాంస్యం, తూర్పుగోదావరి జిల్లాకు ఒక రజతం, విజయనగరం జిల్లా విన్నిన్ అకాడమీ విద్యార్థులు కాడెట్ పూమ్‌సేలో యమ్ సాయి కిషోర్ రెండు, ఎ దీక్షిత ఒక బంగారు పతకాలు, ఉమ్మడి విశాఖ జిల్లా చోడవరానికి తొమ్మిది పతకాలు వచ్చాయన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ తైక్వాండో పోటీలో పతకాలు సాధించిన క్రీడాకారులను, అలాగే గోవా 37వ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన విశాఖ విద్యార్థి కె కనక మహాలక్ష్మి, నెల్లూరు జిల్లా టి వరుణ్, కోచ్‌లు పి విన్నిష్, కె ప్రదీప్ కుమార్, గండి శేఖర్‌బాబు, సంతోష్ లక్ష్మీఅస్లం, నోకియా ప్రసాద్‌లను రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ టి హర్షవర్ధన్ ప్రసాద్, సెక్రటరీ యల్ టి చంద్రమౌళి, ఆర్గనైజింగ్ చైర్మన్ బియన్‌యస్ ప్రసాద్, డి.వి.చారి, జిల్లా సెక్రటరీ గణేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ, విడిటిఎ ట్రెజరర్ చంద్రశేఖర్ అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పల్లం మురళీకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించాలి

మాట్లాడుతున్న అప్పలనాయుడు

ప్రజాశక్తి-పెందుర్తి : ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని మాజీ కార్పొరేటర్ శరగడం చిన్న అప్పలనాయుడు కోరారు. డిఆర్‌ఒకు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం దీనిపై ఆందోళన చేపట్టారు. 96వ వార్డు దొగ్గవానిపాలెం కాలనీ, సర్వేనెంబర్ 121/3లో 1.98ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని. కాలనీవాసులు సామాజిక అవసరాలను దీన్ని వినియోగిస్తున్నారన్నారు. కొంతమంది ఆ స్థలంపై కన్నేసి కబ్జా చేయడానికి చూస్తున్నారని, వారి బారినుంచి రక్షించి, ప్రజోపయోగ అవసరాలకు వినియోగించాలని కోరారు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- గాజువాక : న్యాయవాదుల సంక్షేమ స్టాంపును ధరను పెంచుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గాజువాక బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవి స్వామి ఆధ్వర్యంలో న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రతి పిటిషన్‌కు రూ.20 స్టాంపు అతికించాలనే నిర్ణయం ఆమోదయోగ్యం కాదన్నారు. కక్షిదారులపై ఆర్థికభారం పడుతుందని అభిప్రాయపడ్డారు. తక్షణమే .ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బివిఎం కృష్ణ, మహిళా ప్రతినిధి ఎ.సీతామహాలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు డివి రామారావు, ఎస్ ఆదిలక్ష్మి, రెయ్యి విశ్వనాధం, ఈ గిల్బర్ట్, ఎం.రామసుధాకర్, యు.రామశాస్త్రి, జి అప్పారావు, జె.శ్యామలరావు, పి. పురుషోత్తం, సంతోషి పాల్గొన్నారు..

భువనేశ్వరిని కలిసిన ఎమ్మెల్యే గణబాబు

భువనేశ్వరితో గణబాబు కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని గురువారం రాజమహేంద్రవరంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు కుటుంబ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్ట్, తదనంతర విషయాల తోపాటు నియోజకవర్గంలో చేపడుతున్న నిరసనలు, ఇతర విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

14న ధమ్మ చక్ర మహోత్సవం

ప్రజాశక్తి -సీతమ్మధార : ఈనెల 14న నిర్వహించనున్న 67వ ధమ్మ చక్ర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కల్యాణరావు, .జెవి.ప్రభాకరరావు కోరారు. గురువారం అంబేద్కర్ భవన్‌లో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లక్షలాది మందితో బౌద్ధాన్ని స్వీకరించారని, నాటి నుంచి ఏటా ధమ్మచక్ర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎం మల్లయ్య రాజు, బి.గౌతం, ఆర్ సరస్వతి పాల్గొన్నారు.

58వ వార్డులో గడపగడపకూ..

ప్రజాశక్తి -ములగాడ : ప్రజా సమస్యలు పరిష్కారమై, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వమే రావాలని పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. గురువారం 58వ వార్డు ములగాడ-2 సచివాలయ పరిధిలోని శ్రీరాంనగర్, కుంచమ్మ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులు డ్రైనేజీ, టిడ్కో ఇళ్ల, ఇతరత్రా సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆనందకుమార్ మాట్లాడుతూ, అచ్చెంనాయుడు లోవ ప్రాంతంలో ఐదువేలు టిడ్కో ఇళ్లను ఇచ్చామని, తాను బాధ్యతలు చేపట్టాక రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. త్వరలోనే డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గులివిందల లావణ్య, వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణారావు మండల క్లస్టర్ అధ్యక్షులు అంగా రాంప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, సచివాలయ కన్వీనర్లు పిట్ట అప్పలరెడ్డి, సిరిపురం సత్యవతి, వేణుగోపాల్‌రెడ్డి, సూర్యప్రసాద్ రెడ్డి, కన్నబాబు, రాంబాబు, రామారావు, చిప్పల సంతోష్, నేతలు శ్రీనివాసరాజు, సత్యనారాయణ రెడ్డి, చిన్నసత్యనారాయణరెడ్డి, పిలక వెంకటరమణ, కోట సుబ్బలక్ష్మి, బర్రి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు చుక్క వరలక్ష్మి, తోనంగి వెంకటరమణి, శ్రీరామ నగర్, కుంచమ్మ కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షులు సిహెచ్ కాసులు, ఆదినారాయణ పాల్గొన్నారు,

16 నుండి ఈవీఎమ్‌ల తనిఖీ

జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఈనెల 16వ తేదీ నుండి ఈవీఎంలు, వివి పెట్లెలు ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, కంట్రోల్ యూనిట్ల పరిశీలనకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకరి చొప్పున హాజరు కావాలన్నారు. ఈవీఎంలు కంట్రోల్ యూనిట్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో బెల్ ఇంజినీర్లు ప్రదర్శిస్తారని చెప్పారు. పర్యవేక్షక అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎస్పీ కార్యాలయం వద్ద గల గోడౌన్‌లో కట్టుదిట్టమైన భద్రత మధ్య పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ తనిఖీ సుమారు 30 రోజులు వరకు ఉంటుందన్నారు. ఈ తనిఖీకి హాజరయ్యేందుకు జిల్లా రాజకీయ పార్టీలు అధ్యక్షులు సూచించిన వారికి మాత్రమే ఐడెంటి కార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. గత మూడు నెలలుగా జరుగుతున్న సమగ్ర ఓటర్ సర్వే, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, ఓటర్ లిస్టులు రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, వాటిపైన వెరిఫికేషన్ చేసి, అభ్యంతరాలు ఉంటే, రాతపూర్వకంగా తమ దృష్టికి కానీ, ఈఆర్వో లేదా ఆర్డీవోకు తెలియచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), ఆర్.శంకరరావు (సిపిఎం), ద్వారపురెడ్డి పరమేశ్వరరావు (బిజెపి), కొణతాల హరినాథ్ (ఆప్) తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సామాజిక భవనం ప్రారంభం

ప్రజాశక్తి -కశింకోట : మండలంలో తాళ్లపాలెంలో సామాజిక భవనాన్ని గురువారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనం 2004 శంకుస్థాపన చేశారని, నాటి నుండి నిర్మాణం చేయలేదని, ఎన్నికల సమయంలో ఈ భవనం నిర్మాణం పూర్తి చేస్తానని తను వచ్చిన హామీ మేరకు పూర్తి చేశానని తెలిపారు. అరబిందో ఫార్మా కంపెనీ సహకారంతో దీనిని నిర్మించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, వైసిపి నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, నమ్మి గణేష్, కంపెనీ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

15 నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 15 నుంచి 19 వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన నాటకోత్సవాల పర్యవేక్షకులు కేయం నాయుడు తెలిపారు. కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాల పేరుతో స్థానిక గౌరీ సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో జరుగుతాయన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించే నాటక ఉత్సవాల్లో భాగంగా 15వ తేదీన తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారి జరుగుతున్న కథ, రాత్రి 8 గంటలకు కరీంనగర్ చైతన్య కళాభారతి వారి ఖరీదైన జైలు నాటిక, 16వ తేదీన హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ వారి కన్నీటి కథ, భీమవరం ఒంప్రద క్రియేషన్స్ వారి హాస్య నాటిక బావ ఎప్పుడు వచ్చితీవు, 17వ తేదీన హైదరాబాద్ శ్రీ సాయి సంతోషి నాట్యమండలి వారి ఘంటసాల నాటకం, 8 గంటలకు విజయవాడ మైత్రి కళా నిలయం వారి ఇతిహాసం నాటిక, 18వ తేదీన గుంటూరు శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి గమ్యస్థానాల వైపు, ఎనిమిది గంటలకు గుంటూరు జిల్లా పొన్నూరు నిడత్రోలు రసఝరి వారి త్రిజుడు నాటిక, 19వ తేదీన ఆరున్నర గంటలకు గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి ఇంద్రప్రస్థం సాంఘిక నాటకం ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు. వీటిని రసజ్ఞులు తిలకించి ఆనందించవలసిందిగా కోరారు.

మరిడిమాంబ హుండీ చోరీ

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం మరిడిమాంబ అమ్మవారి ఆలయ హుండీ బుధవారం రాత్రి చోరీకి గురైంది. గురువారం ఉదయం కొంతమంది భక్తులు హుండీ పగిలి ఉండడాన్ని చూసి బుచ్చయ్యపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం అనకాపల్లి క్లూస్ టీం సభ్యులు హుండీ పరిసరాలను పరిశీలించారు. భక్తులు అమ్మవారికి వేసిన నగదు పలు ఆభరణాలు 15వేలు నుండి 20 వేల రూపాయల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. హెచ్‌సి అర్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాక్ ఎ గ్రేడ్‌తో డైట్‌కు స్వయం ప్రతిపత్తి

ప్రజాశక్తి-అనకాపల్లి

దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్ఎఎసి) నందు "ఏ" గ్రేడ్‌ను సాధించి, 2023-24 విద్యా సంవత్సరం నుండి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి స్వయం ప్రతిపత్తి హోదాను పొందిందని డైట్ కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ వెల్లడించారు. ఈ మేరకు మన రాష్ట్రంలో ఈ ఘనత సాధించి, విద్యా రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు సంపాదించిన డైట్ కళాశాల ప్రాముఖ్యతను అభినందిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఛైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి కళాశాల యాజమాన్యాన్ని గురువారం సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ గుర్తింపు తమకు ఎంతో గర్వకారణమని, కళాశాల అనుసరిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాలకు ఇది నిదర్శనమని వివరించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మన రాష్ట్రంలో కేవలం 84 కళాశాలలు మాత్రమే ఈ ఘనత సాధించాయని, అందులో డైట్ కళాశాల అవలంబిస్తున్న ప్రణాళికలు, విద్యా బోధన ప్రక్రియలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. వీటిని మరిన్ని కళాశాలలు ఉపమానంగా తీసుకుని ఆచరిస్తే మన రాష్ట్రం కూడా విద్యా రంగంలో అత్యుత్తమ స్థానంలో ఉంటుందని వ్యక్తపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు పాల్గొన్నారు.

అభినందనలు తెలుపుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స

కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

అభయ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని బాట జంగాలపాలెం గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్టీల్ కేనులు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వెంకట రమణ, మాజీ సర్పంచ్ వనం అచ్చం నాయుడు, కాపుశెట్టి వెంకట్.బి. రమణమ్మ, పందిరిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

రైతులంతా సంఘటితం కావాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక నష్టాలు ఊబిలో చిక్కుకుపోతున్న అన్నదాత అభివృద్ధి చెందాలంటే రైతులంతా సంఘటితం కావాలని ఏపీ చెరుకు సంఘం కార్యదర్శి వేలపు కాసుబాబు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఏపీ రైతు సంఘం ప్రథమ మహాసభ ఈ నెల 15వ తేదీన అనకాపల్లిలో జరుగుతుందని, ఆ సభలో రైతుల కోసం అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులందరికీ ఒక పర్యాయం పంట రుణాలు మాఫీ చేయాలని, ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం అందించాలని, విత్తనాలు ఎరువులు పురుగు మందులు 90శాతం సబ్సిడీతో అందించాలని, విద్యుత్ మోటార్లకు మీటర్ల బిగించే ఆలోచన విరమించుకోవాలని, 50 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు రూ.5000 పింఛను అందించాలని, పాడి పశువుల కొనుగోలుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలని తదితర డిమాండ్లపై తీర్మానాలు చేస్తామన్నారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

కీళ్లవాతంపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవ సందర్భంగా సత్యదేవ హాస్పిటల్ వ్యవస్థాపకులు, వైయస్సార్ సిపి వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నరసింహరావు ఆధ్వర్యాన గురువారం ఆసుపత్రి సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న కీళ్లవాత సమస్యలు, ఇమ్యూనిటీ లోపాలే కారణమని పేర్కొన్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపాల వల్ల వచ్చే జబ్బుల రోగుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందన్నారు. కీళ్లవాత రోగులు రుమటాలజిస్టును సంప్రదించగలుగుతున్నారని, కొందరు ఇతరేతర డాక్టర్ల దగ్గర నొప్పులు మందులు వాడటం వలన సైడ్ ఎఫెక్టులకు గురై కొన్ని సందర్భాల్లో వికలాంగులుగా అయిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓవర్సీస్ కంపెనీ మెడికల్ రిప్రజెంటేటివ్‌లు అజయ్ కుమార్, శ్రీనివాస్, బొడ్డేడ కిరణ్, చావల ఉషా కిరణ్, చావల కళ్యాణ్, హుస్సేన్ రఫీ, జూరెడ్డి పద్మారామ్, ముత్యాల దేవి, డాక్టర్ శ్రీఅలేఖ్య, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ లావణ్య, డాక్టర్ వసంత్ కుమార్ ఆళ్ళ, డాక్టర్ సురేష్ కుమార్ సుంద్ర, ఫార్మసిస్టులు, నర్సులు పాల్గొన్నారు.

ముమ్మరంగా యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి- అచ్యుతాపురం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి 50 సంవత్సరాల ఘన కీర్తి కలిగి స్వర్ణోత్సవాలు జరుపుకున్న సంఘం యుటిఎఫ్ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామి సంఘంగా ఉంటూ ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, సమస్యలు పరిష్కారంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ సహకారం తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పోరాడే సంఘానికి మద్దతుగా సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. సిపిఎస్ ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం దొడ్డి దారిని తీసుకువచ్చిన జిపిఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మతం కాదని, ఓపిఎస్ సాధనకు దసరా సెలవుల్లో ప్రత్యక్ష కార్యాచరణకు యుటిఎఫ్ సన్నద్ధమవుతుందని తెలిపారు. పెన్డింగ్ పిఆర్సీలో భాగంగా తక్షణమే ఐఆర్‌ను ప్రకటించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మహిమారావు, జిల్లా కార్యదర్శి జిఎస్ ప్రకాష్, మద్దెల నానాజీ, మారిశెట్టి వెంకట అప్పారావు, కళ్యాణ రావు, సుభాషిణి, ఎస్తేరు రాణి, అరుణ, జాషువా, సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సత్యదేవ హాస్పిటల్ సిబ్బంది

జనరాజ్ దాస్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా జనరాజ్ దాస్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : ఆర్‌ఈసిఎస్ మాజీ చైర్మన్ పెంటకోట జనరాజుదాస్ 64వ జయంతి వేడుకలు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. జనరాజ్ దాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జనరాజు దాస్ ఆర్ఇసిఎస్ చైర్మన్‌గా ప్రాంత వాసులకు విశిష్ట సేవలు అందించారన్నారు. చీకటిలో మగ్గుతున్న మారుమూల ప్రాంతాలకు సైతం విద్యుత్ సౌకర్యం కల్పించి తన ఉదారతను చాటుకున్నారని తెలిపారు. ఆయన కళా రంగం పట్ల ఎక్కువ ఆసక్తి కనబరిచేవారని, దానిలో భాగంగానే విశాఖపట్నం నుండి దర్శకులు సత్యానందును రప్పించి స్థానిక కళాకారులకు నటనలో మెలకువలు నేర్పేందుకు శిక్షణను ఇప్పించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దాడి ముసలి నాయుడు, భీమర శెట్టి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్, సూరిశెట్టి ఆదిలక్ష్మి, మల్ల వరాహ నరసింహారావు, దొడ్డి రమేష్, జెకె బ్రదర్స్, మల్ల శేషు, ఆడారి లక్ష్మణరావు, పెంటకోట శ్రీరామమూర్తి, ఆడారి కన్నబాబు, దాడి శివ, దాడి నాయుడు, పారునాయుడు, ఎస్ రాము, దొడ్డి బుజ్జి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి

గ్రామసభలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-దేవరాపల్లి : గ్రామసభల ద్వారా వచ్చిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు ఆదేశించారు. మండల కేంద్రంలోని సచివాలయం- 2లో గురువారం సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి పథకాలు అందేలా చూడాలని సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు సూచించారు. ఈ సమావేశంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పిఆర్‌కు అప్పగించిన 29 అంశాలపై సమీక్ష నిర్వహించి నివేదిక చదివి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ శంకర్రావు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్లు కొల్లి ఈశ్వరరావు, ఎడ్ల బంగారయ్య, బంధం అప్పలరాజు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూమి పాస్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి పంచాయతీ శివారు చేనులపాలెం గ్రామానికి చెందిన 8 మంది రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష కార్యక్రమం ద్వారా మంజూరైన పాస్ పుస్తకాలను గురువారం తారువలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మంచి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉండాలన్నారు.

పాస్ పుస్తకాలు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి

అసత్య ప్రచారానికి మారుపేరు జగన్

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీష్, కార్యకర్తలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అసత్య ప్రచారానికి మారుపేరు జగన్ రెడ్డని, ఇటువంటి నిరంకుశ నియంతృత్వ అసమర్ధ వ్యక్తిని నమ్మి ఓటు వేసిన ప్రజలు ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. జీవీఎంసీ 84వ వార్డు నెయ్యిల వీధిలో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుని అరెస్టు చేసిన విషయం తనకు తెలియదని చెప్పడం జగన్ మానసిక రుగ్మతకు సైకో ఇజానికి నిదర్శనమని నాగ జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేబాక ఈశ్వర అప్పారావు, రేబాక లోవరాజు, ఆళ్ల రామచంద్రరావు, ధనాల విష్ణు చౌదరి, బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, పొలిమేర నాయుడు, మల్ల గణేష్, విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వర్రావు,కాయల ప్రసన్నలక్ష్మి, బీశెట్టి హేమ, కూరాకుల భారతి, సారిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ జిల్లా టిడిపి కార్యాలయంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా పార్టీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యాన కళా ప్రదర్శనలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, నాయకులు మహ్మద్ నజీర్, దువ్వి కాళీ ప్రసాద్, పొడుగు కుమార్, గరికిన ప్రతాప్, చింతపల్లి చిన పోలరాజు,
కంట జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి సిబిఎన్ మహిళా సైన్యం ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఎల్ఐసి సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు ఫొటో కార్డుకు ముత్యాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.హేమ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : చంద్రబాబు అక్రమ అరెస్టు ను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. మండలంలోని చందనాడ గ్రామంలో గురువారం రాత్రి బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కళ్ళకు నల్ల బ్యాడ్జీలు ధరించి, కాగడాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ నాయకులు కురుందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, అప్పలరాజు పుణ్యమంతుల బాబ్జి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ బాధిత రైతుల నిరసన దీక్షలు ప్రారంభం

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న రైతు కూలి సంఘం నేత మోహనరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా మామిడి పాలెం గ్రామం విఎంఆర్డిఏ లేఅవుట్‌లో ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు రైతు కూలీ సంఘం ఆధ్వర్యాన దీక్షా శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ముందుగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి దీక్షా శిబిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఎమ్ఆర్డిఏ ల్యాండ్ పూలింగ్ పేరుతో అనకాపల్లి జిల్లాలో 12 గ్రామాల్లో 1225 ఎకరాలు డి-పట్టా, కొండ పోరంబోకు భూములను సమీకరించి గిరిజన, దళిత, రైతు కూలీ, పేద ప్రజల పొట్ట కొట్టిందని తెలిపారు. మామిడిపాలెం గ్రామంలో కూడా వందలాది ఎకరాలు సమీకరించిందని, గత నాలుగేళ్లుగా జీవనోపాధిని దెబ్బతీసి తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్-72 ఒప్పందం ప్రకారం రైతులకు కేటాయించిన రెసిడెన్షియల్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేసి, డెవలప్ చేసి ఇవ్వడానికి కూడా కాలయాపన చేస్తుందని విమర్శించారు. నిరసన శిబిరంలో ఎన్‌వైఎస్ నాయకులు నందారపు భాస్కర్‌రావు, 'ల్యాండ్ పూలింగ్ బాధితుల కమిటీ' నాయకులు కొండపల్లి దేముడు, బత్తిన అశోక్, బి.భాస్కరరావు, కె.రామ అప్పారావు, ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో వివేకానంద విద్యార్థికి బ్రాంజ్ మెడల్

మెడల్ సాధించిన మనీష్

ప్రజాశక్తి-చోడవరం : హర్యానాలో జరిగిన సీనియర్ రెజ్లింగ్ జాతీయ ఛాంపియన్ షిప్‌లో శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థి జి.మనీష్ తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు. వచ్చే నెలలో రష్యాలో జరిగే రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌కు భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం మనీష్ దక్కించుకున్నాడు. మనీష్ విజయం సాధించడం పట్ల చోడవరంలో పలువురు ప్రముఖులతో పాటు కాలేజీ యాజమాన్యం అభినందించింది.

మూడు నెలల చిన్నారి మృతి

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని ఐతంపూడి గ్రామానికి చెందిన ఐతిరెడ్డి సతీష్, ధనలక్ష్మి దంపతులకు కుమారుడు రిషికారామ్ (మూడు నెలలు) గురువారం ఉదయం 10 గంటలకు మృతి చెందాడు. బుధవారం చిన్నారికి వ్యాక్సిన్ వేయించినట్లు తల్లి దండ్రులు తెలిపారు. అప్పటివరకు ఆరోగ్యంగానే ఉన్న చిన్నారి మతి చెందడంతో కుటుంబీకులు విషాదంలో మునిగిపోయారు. చిన్నారి మృతి ఘటనపై ఏఎన్ఎం సూర్య కుమారుని వివరణ కోరగా చిన్నారి వ్యాక్సిన్ వల్ల మృతి చెందలేదని తెలిపారు.

దేశ ఔన్నత్యాన్ని చాటుదాం

ప్రజాశక్తి - యలమంచిలి : దేశ ఐక్యత కోసం చేపట్టిన 'నా మట్టి - నా దేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు సమగ్రతను కాపాడుకుంటూ దేశ ఔన్నత్యాన్ని చాటుదామని ఎంపిపి బోదెపు గోవిందరావు, ఎంపిడిఒ అప్పల నాయుడు పిలుపునిచ్చారు. అజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా 'నా మట్టి - నా దేశం' కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగింది. మండలానికి చెందిన సర్పంచ్‌లు, కార్యదర్శులు ఆయా గ్రామాల్లోని దేవాలయ ప్రాంగణాల్లో సేకరించిన మట్టి కలశాలలు, బియ్యం మరో కలశంలో సేకరించి రెండూ కలిపి అమృత కలశయాత్ర ద్వారా ఢిల్లీ పంపుతామని చెప్పారు. ఈ సందర్భంగా కలశాల్లో తలో పిడికెడు బియ్యం వేసిన అనంతరం దేశ భక్తిగీతాలు ఆలాపించారు. స్ఫూర్తి దాయక నాయకుల్ని స్మరించారు. బాలలు ప్రదర్శించిన సాంప్రదాయ కోలాటం, తప్పెటగుళ్ల ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొల్లి త్రినాధ్, రాజు, జడ్పీటిసి సంధ్యారాము, ప్రసాదరావు, పంచాయతీరాజ్ ఇంజనీర్ సోమశేఖర్, ఇఒఆర్డీ దీపిక పాల్గొన్నారు.

కోలాటం ఆడుతున్న చిన్నారులు

సబ్బవరం పిహెచ్‌సిలో వసతులు కరువు

వైద్యురాలితో మాట్లాడుతున్న టిడిపి నేత అప్పలనాయుడు

ప్రజాశక్తి-సబ్బవరం

మండల కేంద్రం సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేవని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక పిహెచ్‌సిని సందర్శించి ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డును సందర్శించారు ఆసుపత్రిలో ఇతర మౌలిక వసతులపై వైద్యాధికారిని డాక్టర్ ఆషాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ఇటీవల సబ్బవరం-చోడవరం రోడ్డులో ఇద్దరు బైక్ యాక్సిడెంట్లో గాయపడగా పిహెచ్సీకి తాను తమ సొంత కారులో తీసుకురాగా ఎటువంటి వసతులు లేక అవస్థలు పడినట్లు ఆయన గుర్తు చేశారు. ఇటీవల కేజీబీవీ పాఠశాల విద్యార్థిని పాముకాటుకు గురికాగా ఆసుపత్రికి తీసుకువస్తే సిబ్బంది లేరని వేరే ఆసుపత్రికి తరలించాలని వైద్య సిబ్బంది చెప్పడం దురదష్టకరమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నా నిధులు మంజూరు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అదీప్ రాజ్ పిహెచ్‌సిలో మౌలిక వసతులు, వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి రవికుమార్, బర్ణికాన సాయినాథరావు, కోటాన అప్పారావు, రేసుపూడి రమణ, తమరాన బంగారు నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, సీరం అప్పలరాజు, ఆకుల గణేష్, కిల్లి వెంకట సత్యనారాయణ, లెక్కల అప్పలనాయుడు, వాకాడ కనకరాజు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వం నిర్ణయించిన సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి పడాల దాసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు నెలలో రెండో శనివారం, పండగ, వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని బాలల హక్కుల కమిషన్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. సెలవుల్లో తరగతులు కొన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నారని తమ దష్టికి వచ్చిందని, ఈ విధంగా నిర్వహించడం వల్ల బాలల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయడం జరుగుతుందని ఎంఈఓ హెచ్చరించారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల సత్తా

-జాతీయ , రాష్ట్ర స్థాయికి ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థినిలు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు స్థానిక వినయ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బత్తుల వాసు తెలిపారు.గురువారం కరస్పాండెంట్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఈనెల 6నుండి 9 వరకు అండర్ 19 విభాగంలో ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించగా అందులో రాయవరం గ్రామానికి చెందిన వినయ్ జూనియర్ కళాశాలకు సంబంధించి ఇద్దరు విద్యార్థినిలు గుండారావు హేమ హసిని (ఎంపీసీ), పులిగా సులోచన (ఎంపీసీ) పాల్గొని నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నార్నారు. దీంతో ఈనెల చివరి వారం జమ్మూ కాశ్మీర్‌లో జరిగే జాతీయస్థాయి అండర్ 19 పోటీలకు వీరిద్దరూ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడంతో కళాశాల ప్రిన్సిపల్ వెలగా అప్పారావు అభినందనలు తెలిపారు.

ఎస్.రాయవరం:స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 బాలుర కేటగిరిలో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కే శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి టోర్నమెంట్ సెలక్షన్ లో భాగంగా ఈనెల 9న కశింకోట మండలం ఏ ఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సెపక్ తక్రా ఆటల పోటీలలో ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొల్నాటి ఫణీంద్ర,శాఖపట్నంలో జరిగిన అండర్ 17 విభాగం స్విమ్మింగ్ పోటీలలో కారే భరణి వీరిద్దరూ అర్హత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్ సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

నక్కపల్లి:రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు చినదొడ్డిగల్లు విద్యార్థిని ప్రియ దర్శిని ఎంపికైనట్లు హెచ్ఎం కవిత, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 11 న కణితి హైస్కూల్ లో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో జరిగిన త్రో బాల్ పోటీలలో 15 నియోజక వర్గాల జట్లు పాల్గొనగా, పాయకరావుపేట నియోజక వర్గం తరుపున చినదొడ్డిగల్లు హైస్కూల్ విద్యార్థిని విశ్వనాధుల ప్రియ దర్శిని(10వ తరగతి) పాల్గొని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ మేరకు విద్యార్థి ప్రియదర్శికి అభినందనలు తెలియజేశారు.

నక్కపల్లిలో ఎంపికైన క్రీడాకారిణితో ఉపాధ్యాయులు

నిరసన చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

బార్ అసోసియేషన్ సభ్యుల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: కోర్టులో కక్షిదారులు తరుపున దాఖలు చేసే పిటీషన్లపై రూ.20 స్టాంప్ నిబంధనలను నిరసిస్తూ నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం తమ విధులు ను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్య నారాయణ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధానం ఆంధ్ర రాష్ట్రంలోనే అమలు చేయడం సరి కాదన్నారు. గతంలో కోర్టు లో కక్షిదారులు తరుపున క్రిమినల్, సివిల్ దావాలలో పిటీషన్లు దాఖలు చేయాల్సివచ్చినపుడు ఒక్క రూపాయి, రెండు రూపాయలు స్టాంపులు ఉపయోగించేవారమన్నారు. ఇప్పుడు వాటి స్థానంలో రూ.20 స్టాంపు ప్రవేశ పెట్టడం అన్యాయం అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే రెండు రోజులు విధులను బహిష్కరిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇట్టంశెట్టి సూరి బాబు, సీనియర్ న్యాయవాదులు కామిరెడ్డి సత్యనారా యణ, అనిమీ రెడ్డి గోవింద్, నాయుడు, సింగపల్లి రామలక్ష్మి, వాసవీ దత్తా పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షకు మందుల కొరత లేదు

-అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హేమంత్

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

ప్రజాశక్తి-కె.కోటపాడు:జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు మందులు కొరత లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ అన్నారు. మండలంలోని ఆర్‌వై అగ్రహారంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 105 రకాల మందులను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏడు రకాల టెస్టులు నిర్వహించి కిడ్నీ, క్యాన్సర్, షుగర్, టిబి తదితర దీర్ఘకాలిక రోగాలకు అవసరమయ్యే ఖరీదైన మందులను అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్ బి సుశీల పరిశీలించారు.

దేవరాపల్లి:మండలంలోని మారేపల్లి గ్రామలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, తహశీల్దారు ఎం.లక్ష్మి, వైసిపి నాయకులు ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారం గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సందర్శించారు. ఈ శిబిరంలో 420 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకారపు నాగేశ్వరిదేవి నాగరాజు, ఎంపీడీవో సువర్ణ రాజు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు,ఎంపీటీసీ దేవర అప్పారావు, వైద్యులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని బోదువలస గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు, వైసిపి నాయకులు కోటాన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, సర్పంచ్ నేబర్తి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని కుంచంగి గ్రామంలో సర్పంచు పల్లెల నాగలక్ష్మి నాగేశ్వరరావు జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారు. అంగన్వాడి టీచర్స్ పెట్టిన స్టాల్స్‌ను సందర్శించారు. ఎంపీడీవో నరసింహారావు, ఎంఈఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని వెదురుపర్తి గ్రామంలో నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశీలించారు. మిల్లెట్స్‌తో తయారు చేసిన ప్రత్యేక వంటకాలను ఆయన రుచి చూశారు. ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, తహశీల్దార్ సత్యనారాయణ, ఎమ్‌పిడిఓ రవికుమార్ పాల్గొన్నారు.

నక్కపల్లి :గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబురావు కోరారు. మండలంలో దొండాడ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ వీసం నానాజీ, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి పాల్గొన్నారు

కోటవురట్ల:ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ అన్నారు. మండల కేంద్రంలో సుమారు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జోనల్ అధికారి రామచంద్రరావు పరిశీలించారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు పర్యవేక్షణ చేశారు.

ఎస్‌రాయవరం:మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి సైతారుపేట గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న సురక్ష నిర్వహించినట్లు సర్పంచ్ రమణబాబు తెలిపారు. వైద్య శిబిరానికి 380 మంది ఆరోగ్య సమస్యలతో వచ్చారన్నారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహశీల్దార్ విజయ్ కుమార్, వైద్యులు వాసంతి, అనుష, సురేష్, వెంకటరావు పాల్గొన్నారు.

గొలుగొండ:పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. కొత్త మల్లంపేట సచివాలయ పరిధిలో సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ జ్యోతి, వైద్యులు శ్యామసుందర్, ధనుంజయ్, మధుసూదన్, అనూష, శ్రీను, మండల యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, చిన్నయ్యపాలెం సర్పంచ్ రాజేశ్వరి పాల్గొన్నారు

రోలుగుంట:మండలంలోని కొవ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో సర్పంచ్ ఎర్రంశెట్టి కాంతమ్మ అధ్యక్షతలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్‌రావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మీ పాల్గొన్నారు.

విశాఖ జిల్లాలో వైద్యశిబిరాలు

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ లక్ష్మీభవాని ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్పెషలిస్ట్ వైద్యులతో అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు, జెడ్‌పిటిసి గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, ఎంపిడిఒ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. గర్భిణులకు వైఎస్‌ఆర్ కిట్లను అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు సత్యవతి, అప్పలకొండ పాల్గొన్నారు.

వేపగుంట : వెంకటసాయినగర్, యుపిహెచ్‌సి దగ్గర, ముత్యమాంబ కాలనీలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు.ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేసి గర్భిణులకు అవగాహన కల్పించారు. జెడ్‌సి ఎం.మల్లయ్యనాయుడు, ఎఎంఒహెచ్ కృష్ణంరాజు, ఎస్‌ఎస్.మూర్తి, ఎపిడి శ్రీరాం, వైసిపి నగర ప్రతినిధి వై నాగేశ్వరరావు, డాక్టర్ విష్ణు పాల్గొన్నారు. వెయ్యి మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

ఎంవిపి కాలనీ : మద్దిలపాలెం భానునగర్‌లోని సిఎంఆర్ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా ప్రత్యేకాధికారి, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.కోటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిబిరంలో ఎంత మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, శిబిరంలో కల్పించే మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్ఎస్.వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిపిఒ చక్రవర్తి, బయాలజిస్ట్ సాంబమూర్తి పాల్గొన్నారు.

హాజరైన వైద్యులు, నిర్వాహకులు

కేన్సర్ వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక వాసవి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ఉచిత కేన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది. నర్సీపట్నం రోటరీ క్లబ్ సహకారంతో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ఈ శిబిరంలో ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న 250 మంది రోగులను వైద్యులు పరీక్షించారు. స్త్రీలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు మాశంకర్, సుభద్ర, రమ్య, సౌజన్య రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి కళ్యాణ మండప సంఘం అధ్యక్షులు జాలుమూరి బంగార్రాజు, కార్యదర్శి వెలగా నారాయణరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్, కార్యదర్శి వై.శ్రీనివాసరావు, ట్రెజరర్ పద్మనాభుని రాయుడు, క్లబ్ సభ్యులు సుతాపల్లి శ్రీకాంత్, సుతాపల్లి శ్రావణ్, విశ్వనాధ్, కన్నయ్య శెట్టి, రమేష్, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

చేపడుతున్న నమోదు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో అంబేద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) జిల్లా కో కన్వీనర్ సరమండ వీరబాబు, మండల కన్వీనర్ జువ్వల వరహాలబాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వం నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏయిమ్ వ్యవస్థాపకులు పీవి.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు చేస్తున్నామన్నారు. ప్రత్యేక దళిత పంచాయతీలు సాధించడమే ఏయిమ్ లక్ష్యమని, అవి సాధించేవరకు పోరాడుతుందన్నారు. ప్రత్యేక దళిత పంచాయతీలతో మాత్రమే దళిత వాడలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్ల అప్పారావు, కార్యదర్శి బి.అప్పారావు, ఎస్.రాజు, ఏఐఎం సభ్యులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్‌ను జివిఎంసి నడపాలి : సిపిఎం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆర్‌కె.బీచ్ రోడ్డులోని జివిఎంసి ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మూడేళ్లకు లీజుకు ఇవ్వాలన్న జివిఎంసి నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు డిమాండ్ చేశారు. కోవిడ్ తరువాత స్విమ్మింగ్ పూల్ నిలిపివేసారని, రూ.2.5 కోట్ల ప్రజాధనంతో ఆధునీకరించి ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు మూడేళ్లపాటు లీజుకివ్వడం దారుణమని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంవిపిలో రూ.25వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనాను ప్రైవేట్ వ్యక్తికి అప్పగించడం వల్ల అధిక ఫీజులు వసూలు చేసి కాంట్రాక్టర్ లాభపొందుతున్న విషయాన్ని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కాంప్లెక్సులు, స్విమింగ్ పూల్స్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతే క్రీడాకారుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనుక్కుతీసుకోవాలని, జివిఎంసియే నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

బాబ్జిని సత్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఎయును సందర్శించిన ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ కె.బాబ్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఎయు వీసీ ఆచార్య పివిజిడి.ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ప్రసాదరెడ్డి వివరించారు. అనంతరం ఆరోగ్య విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య డాక్టర్ కె.బాబ్జి మాట్లాడుతూ, ఆంధ్రమెడికల్ కళాశాల విద్యార్థిగా ఉన్న సమయంలో ఏయూకు వచ్చిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం డాక్టర్ బాబ్జిని ఎయు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి అభినందించారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇటీవల మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తన చాంబర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జివిఎంసి ఉన్నతికి ఎంతో కృషి చేసిన ఉద్యోగులు వివిధ ఆరోగ్య సమస్యలతో సర్వీస్‌లో ఉండగా అకాల మరణం పొందడంతో వారి కుటుంబాలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్లకు, ఒక మజ్దూర్‌కు, ముగ్గురు పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామక పత్రాలను అందించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలను అందిస్తున్న మేయర్

సౌకర్యాలు లేక ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఏజెన్సీ ముఖ ద్వారం కేడీపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు సౌకర్యం లేదు. కనీసం ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేయలేదు. బస్సుల రాకపోకల సమయాలను తెలిపే సిబ్బంది లేరు. వర్షాలు పడితే కాంప్లెక్స్ ఆవరణలోకి అడుగు పెట్టే పరిస్థితి లేదు. కాంప్లెక్స్ లో కుర్చీలు విరిగిపోతే మరమ్మత్తు చేసే నాధుడే లేడు. ఇన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈ కాంప్లెక్స్‌లో తగు సౌకర్యాలు సంబంధిత అధికారులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విరిగి పోయిన కుర్చీలు

రిసార్ట్స్ పేరిట రుషికొండపై సీఎం క్యాంపు కార్యాలయం

గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రిసార్ట్స్ పేరిట రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం కోసం సుమారు రూ.270 కోట్ల భారీ ఖర్చుతో విలాసవంతమైన భవనాల్ని శరవేగంతో నిర్మిస్తున్నారని మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. ఎంవిపి కాలనీలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రిసార్ట్స్ పనులు కోసం రెండు దశల్లో మొత్తం రూ.168.47 కోట్లు విడుదల చేశారని, లాండ్ స్కేపింగ్, కాంపౌండ్ వాల్, లైటింగ్‌కు రూ.8.58 కోట్లు, రోడ్లు, కాల్వలు, పార్కింగ్ సౌకర్యాలు కోసం రూ.16.40 కోట్లు, నీటి సరఫరా, విద్యుత్, మురుగునీటి సంబంధిత పనులకు రూ.29.80 కోట్లు ఇంటీరియర్, నిర్మాణాల ఆకృతుల కోసం రూ.19 కోట్లు, ఏపీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యాన 10 ఎకరాల్లో ల్యాండ్ స్కాపింగ్ కోసం రూ.4.20 కోట్లు, కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రూ.7 కోట్లు , 10 కి.మీ. పైగా భూగర్భ కేబుల్ ఏర్పాటుకు రూ.14.73 కోట్లు ఖర్చు చేసి ముఖ్యమంత్రి విలాస భవనం కట్టుకుంటున్నారని, ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోగొట్టడం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. సీఎం కుటుంబానికి అత్యంత సన్నిహితులైన ఆర్కిటెక్టర్లతో భవన నిర్మాణాలకు సంబంధించిన ఇంటీరియర్ డిజైన్ల వరకు అన్ని పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు ఏకంగా రూ.19 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.

ప్రాజెక్టు పేరుతో అనుమతులు తీసుకుని, అతి రహస్యంగా, అక్రమంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించారని ఆరోపించారు. చంద్రబాబును జైల్లో పెట్టి జగన్ వికృతానందాన్ని పొందుతున్నారని విమర్శించారు.

నిన్నటిదాకా మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రచారం చేశారు. ఇప్పుడు "వై ఏపీ నీడ్స్ జగన్" అనే కొత్త పల్లవి అందుకొన్నారని, వై ఏపీ నీడ్స్ జగన్.. దేనికోసం అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినందుకా? పోలవరం పూర్తి చేయనందుకా? రాజధాని నిర్మాణం చేపట్టనందుకా? ప్రత్యేక హోదా సాధించనందుకా? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అంగీకరించినందుకా? విశాఖకు రైల్వేజోన్ సాధించనందుకా? మద్యపాన నిషేధం కాస్తా ఏరులై పారిస్తునందుకా? ఇసుకను వ్యాపారంగా మార్చేసి ప్రజల నడ్డి విరుస్తునందుకా? యువతకు ఉద్యోగ కల్పన చేయనందుకా ? రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేతల పట్ల కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడినందుకా? రాష్ట్రం నుంచి పెట్టుబడుదారులను తరిమేసినందుకా? నిత్యావసరాల ధరలు పెంచినందుకా? అని ప్రశ్నించారు. ఈ మీడియా కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఉత్తర నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి విజయ్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

-తెలుగు మహిళా అధ్యక్షులు అనిత

ప్రజాశక్తి- ఎస్.రాయవరం: నిరంకుశ పాలనతో ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రచార్బాటాలకు ప్రాధాన్యతనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. గురువారం మండలంలోని అడ్డరోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిందని, మండలంలోని పలు సమస్యలను తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్న తనను విశాఖలోని తన స్వగృహంలో గృహ నిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. మండలంలోని పెనుగొల్లు గ్రోయిన్, వరహానది గట్టు, పోలవరం ప్రాధమిక పాఠశాల ఊరికి దూరంగా 3 కిలోమీటర్ల దూరంలో నిర్మించడం వంటి పలు సమస్యలను తెలియపరచాలని అనుకోవడం నేరమా అని ఆమె ప్రశ్నించారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం మండలంలోని సుమారు 12 వేల ఎకరాలకు నీరు లేక బీడు భూములుగా మారే ప్రమాదం నెలకొందన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తనతోనే సాధ్యమని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ నిధులను మళ్లించి, పంచాయతీ అధికారాలను రద్దు చేసి, సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనుడని ఆమె అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యలను తెలియజేస్తే ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధుల డొల్లతనం బయటపడుతుందనే భయంతో తనను అడ్డుకున్నారన్నారు. తనను గృహ నిర్బంధం చేసిన ఘటనను జిల్లా కలెక్టర్, ఎపిఎస్ల దృష్టికి తీసుకువెళ్తే తమకు తెలియదని చెప్పడం విడ్డూరమని, ఈ ఘటనపై మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా జనరల్ సెక్రటరీ లాలం కాశీ నాయుడు, మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్దం, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం రామకష్ణ, మాజీ మండల అధ్యక్షులు నల్లపరాజు వెంకట్రాజు, పార్టీ సీనియర్ నాయకులు అల్లు నర్సింహామూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిత

విద్యుత్ కోతలతో అవస్థలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట:గత కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో ఉండక పోవడంతో మండల వాసులు విలవిలలాడుతున్నారు. నిరంతర విద్యుత్ అంటూ ప్రభుత్వం చెప్పే మాటలకు విద్యుత్ సరఫరా లో అంతరాయానికి సంబంధం లేకుండా ఉంది. గత కొద్దిరోజులుగా మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వడ్డాది, పోలేపల్లి, రాజాం విద్యుత్ సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుంది. విద్యుత్ సరఫరాలో కోతలు లేవని ప్రభుత్వం చెప్తున్నా.. అనధికారికంగా కోతలు విధిస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. విద్యుత్ సక్రమంగా లేకపోవడంతో వ్యాపారాలు సైతం సక్రమంగా సాగడం లేదు.వడ్డాది విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గత మంగళవారం ఉదయం ఆరు గంటల నుండి 7:30 వరకు, రాత్రి 9 గంటల నుంచి 11 వరకు, బుధవారం ఉదయం 10 గంటల 11-30 గంటల వరకు సరఫరా నిలిచిపోయింది. అలాగే ప్రతిరోజు ఏదో ఒక సమయంలో గంట గంటన్నర పాటు విద్యుత్ కోతలు అనధికారికంగా విధిస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే అనిత పరామర్శ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు టేకు అప్పారావు, ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు.అప్పారావు మాతృమూర్తి ఇటీవల మతి చెందారు .ఈ మేరకు గురువారం ఆయన్ను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కుప్పిశెట్టి వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు కురుందాసు నూకరాజు ,శ్రీనివాసరావు ఉన్నారు .

నేడు నక్కపల్లి మండల సమావేశం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 13న శుక్రవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ రత్నం అధ్యక్షతన జరుగు సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు

బైక్ యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గొలుగొండ:నర్సీపట్నం నియోజక వర్గంలోని 5వ షెడ్యూల్ ఏరియాలో ఏజెన్సీ ప్రాంతంలో విలీనం కాకుండా మిగిలిన ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని, నాన్ షెడ్యూల్ గ్రామాలలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి నాలుగు రోజుల పాటు చేపట్టిన బైక్ యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఇంచార్జ్ బొట్టా నాగరాజు కోరారు. గురువారం గొలుగొండ మండలం కసిమి పంచాయతీలో పలు ఆదివాసీ గ్రామాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

వంట పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి -అనంతగిరి:రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన వంట పాత్రలను 160 ప్రాథమిక పాఠశాలలకు గురువారం స్థానిక ఎంపీపీ శెట్టి నీలవేణి చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో విద్యా బోధనలు మరింత మెరుగు పరిచేందుకు అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. నాడు నేడు పథకం తో పాఠశాలల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ వెంకటరమణ, ఎంఈఓ బాలాజీ, భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.